461) గుండక్రియ

ప॥ నీవే సేసినచేత నీవే చేకొనకుంటింతే । యీావల నీసొమ్ము నీకే ఇయ్య సిగ్గయ్యీనయ్యా ॥

చ॥ ఆలు బిడ్డల గని యటు దనమగనికి । సీలాన సమర్పణ సేయవలెనటనయ్యా ।
తాలిమి బుణ్యాలు సేసి దైవమా నే నీకు । యేలీల బుణ్యాలు సేసి దైవమా నే నీకు ॥

చ॥ అంకెల గన్నకొడు కటు దమతండ్రికిని । తెంకి నే నీవాడ నని తెలుపగవలెనటనయ్యా ।
లంకె నాలోపలనున్న లక్ష్మీశ నే నీకు । పొంకపు నీ బంట నన్న బునరుక్తయ్యీ నయ్యా ॥

చ॥ తననీడ యుద్ధములో దానే యటు చూచి । సనివడి వూరకే భ్రమయవలెనటయ్యా ।
అనుగుశ్రీవేంకటేశ ఆతుమలోనున్న నిన్ను । గని మని శరణంటి గడ బూజించనేలనయ్యా ॥